# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 17 | పేజీలు: 5 | వెల: రూ.4/- | శుక్రవారం5 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## టారిఫ్ యుద్ధాన్ని ముగించండి

### ట్రంప్‌కు శశిథరూర్ సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం)

ప్రపంచానికి అత్యవసరమైన భారత్–అమెరికా వ్యూహాత్మక బంధాన్ని కాపాడేందుకు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని ముగించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచించారు. అమెరికకా అధ్యక్షుడు న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని ఆయన హెచ్చరించారు. ఓ ఆంగ్లపత్రికకు రాసిన వ్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఫలితంగా ప్రాంతీయ భద్రతలో అస్థిరత ఏర్పడటమే కాకుండా.. భారత్ అమెరికా వ్యతిరేక కూటమిలోని రష్యా, చైనాకు దగ్గరవుతుందన్నారు. వ్యూహాత్మక స్వతంత్ర వైఖరి అనేది సార్వభౌమాధికారమని అమెరికా గుర్తించాలన్నారు.

# రైతులను ఆదుకుంటాం

## ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు కట్టిస్తాం

### కొడంగల్ ఎంతో.. నాకు కామారెడ్డి కూడా అంతే

### నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### నష్టపోయిన విద్యార్థులకు భరోసా

### జలమయమైన కామారెడ్డి జీఆర్ కాలనీలో పర్యటన

### బాధిత ప్రజలతో చర్చించిన సీఎం రేవంత్

కామారెడ్డి, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం)

నేను ఆనాడు చెప్పా.. ఈనాడు చెబుతున్నా.. నా సొంత నియోజకవర్గం కొడంగల్ కు ఎంత సాయం చేస్తానో.. కామారెడ్డికి అంతే సాయం చేస్తానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కామారెడ్డి తనకు సొంత నియోజకవర్గం లాంటిదని సీఎం చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. భారీ వరదకు కామారెడ్డిలోని పలు కాలనీలు నీట మునిగాయి. వేల ఎకరాల పంట వరదలకు కొట్టుకుపోయింది. వర్షం, వరదలతో అల్లాడిపోయిన ..మిగతా 2లో





### స్వావలంబన దిశగా మార్చడానికి

# సంస్కరణలు అవసరం

## అందుకే జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం

### హెయిర్ పిన్స్ కూడా తెప్పించుకోవడం మానాలి

### లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాం

### గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు వేశారు

### ఇవన్నీ తగ్గించుకోగిలిగితేనే స్వావలంబన సాధ్యం

### జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం)

కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ దమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చినట్లుగానే ..మిగతా 2లో

# వరద సాయం రూ.16,732 కోట్లివ్వండి



### తెలంగాణలో వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

### ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5018.72 కోట్ల నష్టం

### గతేడాది రూ.11,713 కోట్ల నష్టానికీ సాయం అందలేదు

### గత, ప్రస్తుత సాయం కింద 16,732 కోట్లు అందించండి

### అమిత్ షాకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల విజ్ఞప్తి

### ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు సాయం చేయాలని

### కేంద్ర మంత్రి నిర్మలకు భట్టి, తుమ్మల వినతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం)

తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలను జాతీయ విపత్తుగా పరిగణించి ప్రత్యేక సాయం అందించాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. వర్షాలతో భారీగా పంట, ..మిగతా 2లో



# భారీగా డ్రగ్స్ పట్టివేత

### డ్రగ్స్ పెడ్లర్లతో పాటు 8 మంది ట్రాన్స్‌జెండర్ల అరెస్ట్

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం)

నగరంలో భారీ డ్రగ్ ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు .. డ్రగ్స్ సేవిస్తున్న పది మందిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌అదుపులోకి తీసుకుంది. ఇద్దరు పెడ్లర్లతో పాటు– 8 మంది ట్రాన్స్‌జెండర్ (గే) కన్స్యూమర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పెడ్లర్ల నుంచి వంద గ్రాముల ఎండీ ఎంఎస్ స్వాధీనం చేసుకున్నారు.ఓ యాప్ ద్వారా డ్రగ్స్ కొనుగోలు, అమ్మకాలు చేస్తున్నట్లు– గుర్తించారు. ఇందులో ట్రాన్స్‌జెండర్లు (గే) సైతం ఉన్నట్లు– ..మిగతా 2లో

### నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం

# ముగ్గురు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య

### కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం



నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం)

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం జరిగింది. తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలేం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు, దీపిక దంపతులు. వీరికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), శివధ(4) ఉన్నారు. భార్యతో కలహాల నేపథ్యంలో గత నెల 30న కుమార్తెలు, కుమారుడిని తీసుకుని వెంకటేశ్వర్లు శ్రీశైలం వెళ్లాడు. అక్కడి నుంచి అదేరోజు రాత్రి పిల్లలను తీసుకుని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్‌కు వెళ్లాడు. 31న ఉప్పునుంతల మండలం సూర్యతండా సమీపంలో చిన్నకుమార్తె వర్షిణి, కుమారుడు శివధర్మపై పెట్రోల్ పోసి ..మిగతా 2లో

# మా బంధం దౌత్యానికి మించినది

### సింగపూర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు

### ఏఐ, గ్రీన్ షిప్పింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో సహకారం

### చెన్నైలో సింగపూర్ సహకారంతో నైపుణ్యాభివృద్ధి కేంద్రం

### వాణిజ్య ఒప్పందాల సమీక్షకు ఇరు దేశాల నిర్ణయం



2

# ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంప విలయం

### 2,200 దాటిన మృతులు

### దాదాపు 4,000 మందికి తీవ్ర గాయాలు

### కొనసాగుతున్న సహాయక చర్యలు..

### అడ్డంకిగా మారిన కొండ ప్రాంతాలు

### మళ్లీ మళ్లీ కంపిస్తున్న భూమి.. ప్రజల్లో భయాందోళనలు

### 21 టన్నుల సహాయ సామగ్రితో ఆదుకున్న భారత్

### మట్టి ఇళ్ల కింద చిక్కుకుపోయిన వందలాది కుటుంబాలు



2

## స్వావలంబన దిశగా మార్చడానికి
# సంస్కరణలు అవసరం

**మొదటి పేజీ తరువాయి...**

దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చానన్నారు. వస్తు-సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించానని.. అందుకే జీఎస్టీ పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్త సంస్కరణల వల్ల ఆత్మనిర్భర భారత్ లక్ష్యం మరింత ముందే సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ శ్లాబుల సవరణలతో అందరికీ ప్రయోజనం ఉంటుందని.. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ స్వాతంత్ర్యం తర్వాత జీఎస్టీ సంస్కరణలు అతిపెద్ద నిర్ణయంగా అభివర్ణించారు. సంస్కరణలతో జీఎస్టీ పన్ను విధానం మరింత సులభతరంగా, పారదర్శకంగా మారింద



న్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి మద్దతు, వృద్ధికి డబుల్ డోస్ అని అభివర్ణించారు. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు సరళమైన పన్ను వ్యవస్థ, జీవన నాణ్యతను మెరుగుపరచడం, వినియోగం మరియు వృద్ధిని పెంచడం, వ్యాపార సౌలభ్యత, సహకార సమాఖ్యవాదం అనే ఐదు రత్నాలను జోడించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయంలో మార్పులు అవసరమని.. అలా అయితేనే ప్రపంచంలో మన దేశాన్ని సరైన స్థానంలో నిలబెట్టొచ్చన్నారు. సెప్టెంబర్ 22న అంటే నవరాత్రి మొదటి రోజున జీఎస్టీ తదుపరి తరం సంస్కరణలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. కాగా, జీఎస్‌టీ-లో భారీ సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 5, 12, 18, 28 శాతాల్లో నాలుగు రకాలుగా ఉన్న జీఎస్టీ ట్యాక్స్ స్లాబ్‌లను ఇకపై 5 శాతం, 18 శాతం స్లాబ్‌లకే పరిమితం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ హయాంలో భారీగా పన్నులు వేశారు. చిన్నారుల చాక్లెట్లపైనా 21శాతం పన్ను వసూలు చేశారు. నేనే ఆ పని చేసివుంటే.. నాపై తీవ్ర విమర్శలు చేసేవారు. మా ప్రభుత్వ విధానం మాత్రం ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే. నవరాత్రి తొలి

రోజు నుంచే జీఎస్టీ కొత్త రేట్లు- అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్తగా పంచరత్నాలను జోడించాం. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది. హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది. టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి. ఇందుకు సంబంధించి ప్రతి ఇల్లు, దుకాణం బయట బోర్డులు కనిపించాలని మోదీ పిలుపునిచ్చారు.



# రైతులను ఆదుకుంటాం

**మొదటి పేజీ తరువాయి...**

వరద బాధితులను పరామర్శించేందుకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. వరదలకు పూర్తిగా జలమయమైన జీఆర్ కాలనీని సందర్శించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడి.. వారి సాదకబాదకాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామని.. అధికారులు అప్రమత్తంగా ఉండటం వల్లే ఆస్తినష్టం జరిగినా ప్రాణనష్టం తగ్గించగలిగామన్నారు. వరదలు రాగానే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందిగా ఇంచార్జ్ మంత్రి సీతక్కను, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్‌తో పాటు- స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించానని.. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేశానని చెప్పారు. అయినప్పటికీ ప్రత్యక్షంగా మీ సమస్యలు తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చానన్నారు. పూర్తి స్థాయి వరద నష్టంతో పాటు- మళ్లీ ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. మీ సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన విద్యార్థుల పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, పశు సంపదను కోల్పోయిన వారికి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ధైర్యంగా ఉండండి.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వరద బాధితులకు భరోసా కల్పించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఇండ్లు కూలిపోయిన వాళ్లకు ఇండ్లిస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డిలోని ఏ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ప్రభావం ఎక్కువగా ఉందని పరిశీలనలో సీఎం గుర్తించారు. తాము పరామర్శించుడు మాత్రమే కాదని సాయం చేస్తామని వరద బాధితుల్లో సీఎం ధైర్యం నింపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలన్నీ వంద శాతం పరిష్కరిస్తామని చెప్పారు. ప్రైవేట్ స్కూల్ పిల్లలు నష్టపోయి ఉంటే ఆదుకుంటామని అన్నారు. వందేళ్లలో రానంత వరద వచ్చిందని, ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు నాయకులు తోడుగా ఉండాలని, భారీ వరదలకు పోచారం ప్రాజెక్టు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిందని వరద బాధితులను ఉద్దేశించి సీఎం రేవంత్ ప్రసంగించారు. పంట నష్టంపై నివేదిక రాగానే ఆర్థిక సాయం అందిస్తామని సీఎం రేవంత్ రైతులకు హామీ ఇచ్చారు. బుడిగిడ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సీఎం పరిశీలించారు. లింగంపేట దగ్గర వరదకు కొట్టుకుపోయిన బ్రిడ్జిని సీఎం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వరద నష్టంపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

# ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంప విలయం

### 2,217కి చేరిన మృతుల సంఖ్య

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం)**

ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. దేశ తూర్పు ప్రాంతాన్ని కుదిపేసిన ఈ ప్రకృతి విపత్తులో మరణించిన వారి సంఖ్య 2,200 దాటింది. మరో 4,000 మంది ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న కునార్ ప్రావిన్స్‌లో భూకంప తీవ్రత అత్యధికంగా ఉంది. సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, కొండ ప్రాంతాలు కావడంతో సహాయక బృందాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

తాలిబాన్ ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఈ భూకంపంలో ఇప్పటివరకు 2,217 మంది ప్రాణాలు కోల్పోయారని, సుమారు 4,000 మంది గాయపడ్డారని డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హందుల్లా ఫిత్రత్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.0గా నమోదైంది.

### మట్టి దిబ్బలుగా మారిన గ్రామాలు

భూకంప ధాటికి అనేక గ్రామాలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. మట్టి, కలపతో నిర్మించిన ఇళ్లు పేకమేడల్లా కూలిపోవడంతో వందలాది కుటుంబాలు శిథిలాల కింద చిక్కుకుపోయాయి. హెలికాప్టర్లు దిగలేని మారుమూల పర్వత ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు తాలిబాన్ అధికారులు కమాండోలను గాల్లోంచి దించుతున్నారు. ఇదిలా ఉండగా, గురువారం మరోసారి 4.8 తీవ్రతతో భూమి కంపించడం ప్రజలను మరింత భయాందోళనకు గురిచేసింది. యూఎస్ జియోలాజికల్ సర్వే (%ఖూ+ూ%) ప్రకారం, మంగళవారం కూడా 5.2 తీవ్రతతో భూకంపం సంభవించింది.

### భారత్ మానవతా సాయం

ఈ విపత్తుపై స్పందించిన భారత్, ఆఫ్ఘనిస్థాన్‌కు అండగా నిలిచింది. 21 టన్నుల సహాయ సామగ్రితో కూడిన విమానాన్ని కాబూల్‌కు పంపింది. ఇందులో టెంట్లు, దుప్పట్లు, అత్యవసర మందులు, జనరేటర్లు, నీటి ట్యాంకులు ఉన్నాయి. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, అవసరమైన మరింత సహాయం అందిస్తామని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. యూరేషియన్, ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్ల సమీపంలో ఉండటం, బలహీనమైన నిర్మాణాల కారణంగా ఆఫ్ఘనిస్థాన్‌లో తరచూ భూకంపాలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి.



జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

## భవిష్యత్ తరాలకు ఆక్సిజన్‌ను అందించే
# బాధ్యతను తీసుకోవాలి

### పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి...జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, సెప్టెంబర్ 04( నమస్తే ఉదయం): జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం గురువారంజిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో చేపట్టగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మొక్కలు నాటడమే కాదని రక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, అది కుటుంబంలో అలవాటుగా మార్చుకోవాలన్నారు. భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందించే బాధ్యతను మనమే తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితం కోరుతూ, పచ్చదనం పెంచుతూ, పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, ఎక్సైజ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా బంధం దౌత్యానికి మించినది

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం)**

భారత్, సింగపూర్ మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాదని, ఇరు దేశాల భాగస్వామ్యం సాంప్రదాయ రంగాలను దాటి అత్యాధునిక సాంకేతిక రంగాల వైపు శరవేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో కలిసి గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా, శాంతి, శ్రేయస్సు అనే ఉమ్మడి దార్శనికతతో ముందుకు సాగుతున్నాయని మోదీ అన్నారు.

సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లారెన్స్ వాంగ్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "భారత్ 'యాక్ట్ ఈస్ట్' విధానంలో సింగపూర్ ఒక కీలకమైన స్తంభం లాంటిది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం ఆసియాన్‌తో కలిసి పనిచేయడం కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు.

భవిష్యత్ భాగస్వామ్యం కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు ప్రధాని వెల్లడించారు. ఇకపై సహకారం అధునాతన తయారీ, గ్రీన్ షిప్పింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) , క్వాంటం టెక్నాలజీ, పట్టణ నీటి నిర్వహణ వంటి నూతన రంగాలకు విస్తరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సింగపూర్ సహకారంతో చెన్నైలో 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దుతామని వివరించారు.

డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే విజయవంతమైన యూపీఐ-పేనౌ అనుసంధానంలో కొత్తగా మరో 13 భారతీయ బ్యాంకులు చేరినట్లు మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంతో (%జజుజాూ%) పాటు, ఆసియాన్‌తో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కూడా నిర్ణీత సమయంలో సమీక్షించాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఇరు దేశాల స్టాక్ మార్కెట్లను కలుపుతూ ఒక వారధిగా నిలుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆగ్నేయాసియాలో సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని, రక్షణ సంబంధాలు కూడా రోజురోజుకు బలపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

## వరద సాయం
# రూ.16,732 కోట్లివ్వండి

**మొదటి పేజీ తరువాయి...**

ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని, కేంద్రం తక్షణమే సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఢిల్లీలో అమిత్ షా అధికారిక నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆగస్టు 25 నుంచి 28వ తేదీ వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని.. కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో భారీ విధ్వంసం జరిగిందని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5,018 కోట్ల మేర నష్టం జరిగిందని వివరించారు. గతేడాది ఖమ్మంతోపాటు పరిసర జిల్లాల్లో భారీవర్షాల కారణంగా రూ.11,713 కోట్ల మేరకు నష్టం వాటిల్లగా, అప్పుడే దీనికి సంబంధించిన నష్ట అంచనా నివేదికను కేంద్రానికి పంపామని గుర్తుచేశారు. ఈ రెండేళ్లకు కలిపి రూ.16,732 కోట్ల సాయాన్ని తక్షణమే అందించాలని కోరారు.

### ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు నిధులివ్వండి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. ఢిల్లీలో ఆమె కార్యాలయంలో గురువారం కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.

రాష్ట్రంలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అనే రెండు సవాళ్లను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిందే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రాం అని వివరించారు. 105 అత్యాధునిక రెసిడెన్షియల్ క్యాంపస్‌లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. ఈ సమగ్ర విద్యా విధానం కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశామని చెప్పారు.

### గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రూ.110 కోట్లు ఇవ్వండి

రూరల్ రోడ్ కనెక్టివిటీ ప్రోగ్రాం కింద ఖమ్మంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రూ.110 కోట్లు ఇవ్వాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. ఢిల్లీలో గురువారం పెమ్మసానితో తుమ్మల భేటీ అయ్యారు.

ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో గిరిజనులు అధికంగా నివసిస్తున్నారని, ఈ ప్రాంతంలో సిమెంట్ కాంక్రీట్ డ్రైనేజింగ్ నెట్‌వర్క్ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని తుమ్మల మీడియాకు వెల్లడించారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం
# ముగ్గురు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య

**మొదటి పేజీ తరువాయి...**

నిప్పంటించాడు. ఆ తర్వాత కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో పెద్దకుమార్తె మోక్షితను కూడా అదే తరహాలో చంపేశాడు. అనంతరం కల్వకుర్తి పట్టణానికి వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి తాగాడు. వెల్దండ మండలం పెద్దాపూర్ శివారు బూరకుంట వద్ద బుధవారం ఉదయం వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యం కావడంతో అతడి సోదరుడు మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయరహదారికి ఇరువైపులా ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగించాయి. ఈ క్రమంలో కాలిపోయిన స్థితిలో చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

# భారీగా డ్రగ్స్ పట్టివేత

**మొదటి పేజీ తరువాయి...**

గుర్తించిన పోలీసులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ నపుంసకులకు డ్రగ్స్ స్లపై చేసిన నైజీరియన్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం పది మందిని అదుపులోకి తీసుకోగా.. అందులో 8 మంది గే లే ఉండటం గమనార్హం. నేటితరం యువతతో పాటు- పాఠశాల విద్యార్థుల్లోనూ మత్తు పదార్థాల వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వీటిని అరికట్టడానికి కేంద్రం, రాష్ట్రాలు పలు చర్యలు తీసుకుంటున్నాయి. తాజాగా ఈ జాబితాలో 'గే' లు సైతం చేరడం ఆందోళన కలిగిస్తోంది. డ్రగ్స్ నిరోధక చట్టాలను పదును తేల్చడం, శిక్షల పెంపుతో పాటు- పోలీస్, కస్టమ్స్, ఎ-క్సై-÷-సజ్ తదితర విభాగాల సమన్వయంతో సమష్టి కార్యాచరణ చేపడుతున్నాయి. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించడం, జాతీయ డీ-ఎడిక్షన్ హెల్ప్‌లైన్ (14446) తీసుకురావడంతో పాటు- 'నశా ముక్త్ భారత్' వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. మాదక ముఠాల పనిపట్టడానికి ఏపీ పోలీస్ శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు- చేశారు. డ్రగ్స్‌వల్ల వాటిల్లే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం, బాధితులకు అండగా నిలవడం వంటి వాటికీ ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయి. అయితే, వీటితోపాటు- యువత డ్రగ్స్‌ను కోరుకోవడానికి కారణమవుతున్న సామాజిక, మానసిక అంశాలపై లోతైన అవగాహన అవసరం.

# సంక్షేమ పథకాలతో నిరుపేద జీవితాల్లో వెల్లివిరుస్తున్న ఆనందం

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే జనగామ జిల్లా 2వ స్థానం

### స్టేషన్ ఘన్పూర్ నియోజక వర్గం మొదటి స్థానం



గౌడ్ అన్నలకు కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా

జనగామ, సెప్టెంబర్ 04 (నమస్తే ఉదయం): జిల్లా లోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కడియం శ్రీహరి పర్యటించి ఇందిరా మహిళా శక్తి పథకం కింద మున్సిపాలిటీ వద్ద వనిత టీ స్టాల్ ను ప్రారంభించారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కల్లుగీత కార్మికులకు కాటమయ్య కిట్స్ పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఏర్పాటుచేసిన వనిత టీ స్టాల్ ను ప్రారంభించి అభినందించారు. మహిళలు వ్యాపార రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం క్రింద 24 చెక్కులను, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికుల కు భద్రత కొరకు 300 కాటమయ్య కిట్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య మాట్లాడుతూ... బాల్య వివాహాలకు చెక్ పెట్టాలన్న ప్రధాన ఉద్దేశంతోనే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ క్రింద ఆర్థికంగా మహిళలకు చేయూత అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని, వారి జీవన శైలిలో మార్పు రావాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ వర్తించాలంటే మహిళలకు 18 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. తెలంగాణలోని ప్రతి వర్గాన్ని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అందుకొరకే కల్లుగీత కార్మికుల భద్రత కొరకు కాటమయ్య కిట్స్ అందచేయడం జరుగుతున్నదన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించాలని శిక్షణ ఇప్పిస్తూ కిట్స్ అందజేస్తున్నామన్నారు. స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ... అవినీతికి అక్రమాలకు తావివ్వకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందునే రాష్ట్రంలోనే గుర్తింపు పొందామన్నారు. భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోనే గౌడ కులస్తులు ఎక్కువగా ఉన్న ప్రాంతమని తెలియజేశారు. ఈ ప్రాంతంలో కల్లుగీత లో కులవృత్తి పై ఆధారపడి జీవిస్తున్నందున వారి రక్షణ దృష్ట్యా కాటమయ్య కిట్స్ ప్రవేశపెట్టి వారికి ధైర్యం కల్పించామన్నారు. మొత్తంగా 900 కాటమయ్య కిట్స్ అందిస్తున్నామన్నారు. గౌడ్ అన్నలకు మరింత భద్రత కల్పించాలని ముఖ్య ఉద్దేశంతో ప్రమాదవశాత్తు మృతి చెందిన కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఐదు లక్షల బీమా కల్పించామన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు నిలువ నీడ కల్పించాలని గొప్ప ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి రాష్ట్రంలో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తలపెట్టామన్నారు. ఒక్క స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 3480 ఇండ్లు మంజూరు చేసి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచామన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లను రెండు నెలల్లోనే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు కడుపునిండా భోజనం పెట్టాలని ఉద్దేశంతో సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టడంలో భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఏకైక రాష్ట్రంగా పేర్కొన్నారు. సన్న బియ్యం పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అమలు చేసేందుకు ఆలోచన చేస్తున్నదన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ...24మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి కొత్త రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన లబ్ధిదారులు కొత్త రేషన్ కార్డులకు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ డివస్ వెంకన్న డిఆర్డిఓ వసంత బీసీ సంక్షేమ అధికారి లక్ష్మీనరసింహారావు, అదనపు డిఆర్డిఓ నూరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, డిపిఎం, మహిళా సంఘ సభ్యులు సంక్షేమ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు



## శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి రూ.2,51,116 విరాళం

### అందజేసిన సీనియర్ జర్నలిస్ట్ వేముల సుధాకర్ రెడ్డి

కొత్తకోట, సెప్టెంబర్ 4(నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి కొత్తకోట పట్టణానికి చెందిన వేముల కవిత , వేముల సుధాకర్ రెడ్డి దంపతులు లు కుమారుడు వేముల సాయి కృష్ణ రెడ్డి, కూతురు డాక్టర్ అక్షయ రెడ్డి లు 2,51,116/- ( రెండు లక్షల యాభై ఒక్కవేయ్యి నూట పదహారు రూపాయలు ) విరాళం ప్రకటించారు. అయ్యప్ప సేవాసమితి ప్రధాన అర్చకులు శ్రీ జంగం నటరాజ్ , అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు , పొగాకు అనీల్ కుమార్ , బలిజ లింగేశ్వర్ , సత్యం సాగర్ , బండారు రాజశేఖర్ , గోవిందు , భీమ కిషోర్ లకు విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భగా అయ్యప్ప సేవాసమితి తరపున ప్రధాన అర్చకులు దాత కుటుంభ సభ్యులను శాలువాతో సన్మానించి వేద మంత్రాలతో ఆశీర్వదించారు.



గణనాథుడికి పూజలు చేస్తున్న న్యాయవాదులు

## ఘన్సీబజార్ గణనాథుని దర్శించుకున్న హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.జగన్

చార్మినార్, సెప్టెంబర్ 4(నమస్తే ఉదయం) ఘన్సీబజార్ నవయువక సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ గణనాథుని కి హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.జగన్, మాజీ పీపీ రాజేందర్ రెడ్డి,మాజీ రెవెన్యూ జి పి హైకోర్టు విజయలక్ష్మి,మాజీ ఎసిపి అశోక్ చక్రవర్తిలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యాపారవేత్త శివ కుమార్అగర్వాల్,సంఘం ప్రతినిధులు రాంకుమార్, జుత్తు,ధీరజ్,దీర్,వీర్, వినాయక, జ్యోతేందర్,సుభాస్,విష్ణు,విశాల్,అనిల్ రాజ్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన పరుమాల రేవతి



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 4(నమస్తే ఉదయం)డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఏటా అందజేసే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను గురువారం ప్రకటించింది. 2025 సంవత్సరానికి జిల్లా నుంచి ఉపాధ్యాయురాలు పరుమాల రేవతి ఒక్కరే అవార్డుకు ఎంపికయ్యారు. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ఉపాధ్యాయురాలు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైనట్టు డీఈవో అబ్దుల్ ఘనీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరూర్ మండలం జాంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచర్ స్కూల్ టీచర్ పరుమాల రేవతి ప్రధానోపాధ్యాయురాలుగా పని చేస్తోంది. గతంలో ధరూర్ మండల కేంద్రంలోని హరిజన్ చెర్రీ ప్రభుత్వ పాఠశాల కంపౌండ్ వాల్ ను స్వంతడబ్బులతో నిర్మించడంతో పాటు స్కూల్ ను సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినందుకు గాను ఈ అవార్డు దక్కింది. ధరూర్ , జాంపల్లి ప్రాథమికపాఠశాలలో ఉత్తమ విద్యాబోధన, బోధనా సామాగ్రి ద్వారా విద్యార్థులకు బోధిస్తూ పలు రకాల సాంస్కృతిక అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దటం ఈమె ప్రత్యేకత. సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా ఆమె చేసిన సేవలకు అనేక ప్రశంసాపత్రాలు పొందారు. ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లో శిల్పవేధికలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డులు తీసుకోనున్నారు. రాష్ట్రస్థాయి అవార్డు అందుకోనుండటం చాల సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయి అవార్డు ఎంపికైన ఉపాధ్యాయురాలిని డీఈఓ అబ్దుల్ గనీ, ధరూర్ ఎంఈఓ రవీందరబాబు, ధరూర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు, అభినందించారు.



"జనగాం తపన" కవితా సంకలనం ఆవిష్కరణ చేస్తున్నా జస్టిస్ చంద్రకుమార్ బిఎస్ రాములు

## "జనగాం తపన" కవితా సంకలనం హైదరాబాద్‌లో ఆవిష్కరణ

జనగామ, సెప్టెంబర్ 04 (నమస్తే ఉదయం): జనగామ జిల్లా కవుల కలాల నుండి జాలువారిన సాహిత్యాన్ని ఒక దగ్గర చేర్చి ముద్రించిన "జనగాం తపన" కవితా సంకలనం హైదరాబాద్ లో గురువారం నాడు ఆవిష్కరించారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్, అంతర్జాతీయ యోగా గురువు, సాధకులు, రచయిత దివంగత డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య సంపాదకత్వంలో వెలువడిన ఈ కవితా సంకలనం ఆయన సంస్మరణ సభలో ఆవిష్కరించి ఘనంగా అక్షర నివాళులు అర్పించారు. తత్వవేత్త బిఎస్ రాములు, జస్టిస్ చంద్రకుమార్,డాక్టర్ మసన చెనప్ప, వెంకటరాజయ్య సతీమణి కరుణరాణి, కుమారులు డాక్టర్ అరవింద్, సందేష్, కుమార్తె శ్వేత లు కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకటరాజయ్యకు ఈ తపన సంకలనం ఆవిష్కరణ సరైన నివాళి అని అన్నారు. సాహిత్య సృజన కలిగిన వెంకటరాజయ్య జీవన ప్రస్థానం సాహిత్య చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో అతిత్వరలో పెద్ద ఎత్తున పరిచయసభ ఎర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంకలనం సహ సంపాదకులు డాక్టర్ యడవల్లి సైదులు, జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక బాధ్యులు జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, గుండె కనకయ్య, చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ మాన్యంపు భుజేందర్, డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్, కొట్టె శ్రీలత తదితరులు పాల్గొన్నారు.




## ప్రైవేటు పాఠశాలలో ఉత్తమ టీచర్‌కు సన్మానం

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్4(నమస్తే ఉదయం)డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గద్వాలలోని విశ్వం అక్షర స్కూల్ కాన్సెప్ట్ స్కూల్ ఆధ్వర్యంలో గురువారం ఉత్తమ టీచర్ గోనెల కవితను స్కూల్ యాజమాన్యం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాడెంట్ పత్తి శ్రీధర్, ప్రిన్సిపల్ ఎవి రత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



సార్క్ ఇంటర్నేషనల్ ఫ్రైడ్ అవార్డు - 2025 ను అందుకుంటున్న డాక్టర్ అభా శర్మ

## అత్తాపూర్ వాసికి సార్క్ ఇంటర్నేషనల్ ఫ్రైడ్ అవార్డుతో పాటు విద్యా వికాస్ ప్రతి పురస్కార్



అవార్డులతో డాక్టర్ అభా శర్మ

బుద్వేల్, సెప్టెంబరు 4 (నమస్తే ఉదయం): అత్తాపూర్ నందన వనం అపార్ట్మెంట్ నివాసి, టైమ్ స్కూల్ లో హింధీ పండిత్ గా పనిచేస్తున్న డాక్టర్ అభా శర్మ సార్క్ ఇంటర్నేషనల్ ఫ్రైడ్ అవార్డు - 2025 తో పాటు విధ్యా వికాస్ ప్రతి పురస్కార్ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆగస్టు 24న నేపాల్ రాష్ట్రం ఖాట్మాండు లో ధారద్దామ్ ఇంటర్నేషనల్, దేవనగరి ఉథ్థాన్ ఫౌండేషన్, బుద్దిస్ట్ వరల్డ్ ఫౌండేషన్, ఏసియా బుక్స్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో నేపాల్ మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ పరమానద్ ఝూ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నానన్నారు . అదే రోజు బనారస్ లో గల కాశీ విద్యాపీఠ్ ఆమె కు విద్యా వికాస్ ప్రతి పురస్కార్ ను అందజేశారు. విధ్యావ్యాప్తికి తాను చేస్తున్న కృషి కి గాను ఈ అవార్డులు వచ్చాయని డాక్టర్ అభా శర్మ తెలిపారు.







## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 4(నమస్తే ఉదయం) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని (శుక్రవారం) పురస్కరించుకొని గురువారం గద్వాలలోని బెటర్ లైఫ్ మోడల్ స్కూల్ లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు విద్యాబోధన చేపట్టారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధాన ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సంజీవరెడ్డి, ప్రిన్సిపల్ సౌజన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# రాజేంద్రనగర్ సర్కిల్‌లో 9వ రోజు కన్నుల పండువగా వినాయక నిమజ్జనోత్సవాలు



రాజేంద్రనగర్ పత్తి కుంట వద్ద వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొన్న సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్



కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయం వినాయకుని లడ్డు ను రూ.2,25,000 లకు తీసుకున్న ఇందిరా గాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ చైర్మన్, పద్మశాలి సంఘం నాయకులు సంకూరి జయప్రకాష్. చిత్రంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



మైలార్ దేవుపల్లిలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని సన్మానిస్తున్న బస్తీ పెద్దలు

### పత్తికుంట వద్ద నిమజ్జన ఊరేగింపును సందర్శించి సూచనలు చేసిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి

### లక్షల్లో పలికిన వినాయక లడ్డూలు

బుద్వేల్, సెప్టెంబరు 4 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో 9వ రోజు వినాయక నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాజేంద్రనగర్, మాణిక్యమ్మ కాలనీ, అంబేద్కర్నగర్, బుద్వేల్, సాయి క్రిష్ణకాలనీ, శ్రీ శివసాయి కాలనీ, భాగవతీగూడ, ఉప్పర్ పల్లి, ప్రేమావతిపేట్, శివరాంపల్లి, కాటేదాన్, టీఎన్జీవోస్ కాలనీ తదితర ప్రాంతాలలో ప్రతిష్టించిన గణనాధులను పత్తికుంట, పల్లెచెరువు లలో నిమజ్జనం చేశారు.

**నిమజ్జన ఊరేగింపు ను పరిశీలించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి :**

రాజేంద్రనగర్ సర్కిల్ పత్తికుంట, పల్లెచెరువు ప్రాంతాలలో జరిగిన వినాయక నిమజ్జన ఊరేగిం పు, నిమజ్జనోత్సవాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి దగ్గరుండి పర్యవేక్షిం చారు. పోలీసులకు, గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులకు పలు సూచనలు చేశారు.



మైలార్ దేవుపల్లి లో గణనాధుని దర్శించుకున్న బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి, నాయకులు ఎస్ వెంకటేశ్ తదితరులు

నిమజ్జనోత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని తెలిపారు. ఆయన వెంట రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, రాజేంద్రనగర్. అత్తాపూర్, మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్లు క్యాస్ట్రో, నాగేశ్వర్ రావు, నరేందర్ లతో పాటు రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ, ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు లు ఉన్నారు.

**కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయంలో జరిగిన లడ్డు వేలం పాట లో పాల్గొన్న ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ :**

తమ ఇంటి దైవమైన కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయంలో జరిగిన వినాయక లడ్డు వేలం పాట లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు. లడ్డు వేలం పాటలో ఇందిరా గాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ చైర్మన్, పద్మశాలి సంఘం నాయకుడు సంకూరి జయప్రకాశ్ రూ.2.25.000లకు వినాయక లడ్డును సొంతం చేసుకున్నారు. ఆయనే 2023లో రూ. 1,80,000లకు, 2024 లో రూ.2,01,600 లకు కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయం వినాయకుని లడ్డును తీసుకుని హాట్రిక్ కొట్టారు. పత్తికుంట వద్ద జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమాలలో గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీదర్, బొక్క బాల్ రెడ్డి, జి.బాబురావు లు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి వివిధ ప్రాంతాలలో జరిగిన పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. మైలార్దేవుపల్లి లో జరిగిన వినాయక నిమజ్జనోత్సవాలు, పూజా కార్యక్రమాలలో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇం చార్జీ పి.కార్తీకరెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఎస్ వెంకటేశ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, నోముల రాము యాదవ్, బండ రాజేష్ యాదవ్, గుమ్మడి కుమార్ తదితరులు పాల్గోన్నారు




హత్యకు గురైన సైఫ్ అహ్మద్ ఖాన్.. మహ్మద్ సైపుద్దీన్ అలియాస్ ఫైజాన్, మహ్మద్ జబి లు

## పాత కక్షలతో ఒకరి హత్య, ఇద్దరు నిందితుల అరెస్ట్

బుద్వేల్, సెప్టెంబరు 4 (నమస్తే ఉదయం) : తన తల్లి ని అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండ తనను ఒక సారి కొట్టిన వ్యక్తి పై పగ పెంచుకున్న ఓ యువకుడు స్నేహితుని తో కలసి హత్య చేశాడు. ఈ సంఘటన బుధవారం రాత్రి రాజేంద్రనగర్ నౌనెంబర్ హర్షమహల్ ఈద్గా వద్ద జరిగింది. హత్య జరిగిన 24 గంటల లోపు అత్తాపూర్ పోలీసులు, రాజేంద్రనగర్ ఎస్ఐటీ జోన్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి హత్య చేసిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి ఒక కత్తి, ఒక ఎఫ్ జెడ్ ద్విచక్ర వాహనం. రెండు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... బహదూర్పుర కిషన్ బాగ్ కు చెంచిన సైఫ్ అహ్మద్ ఖాన్ (23) ఆర్బన్ క్లాంప్ లో ఏసీ టెక్నిషియన్ గా పనిచేస్తాడు. అదే ప్రాం తానికి చెందిన మహ్మద్ సైఫుద్దీన్ అలియాస్ ఫైజాన్ (24) లు స్నేహితులు. ఒక విషయంలో సైవుద్దీన్ తల్లి ని సైఫ్ అహ్మద్ బాన్ అసభ్య పదజాలంతో దూషించాడు. మూడు నెలల క్రితం సైపుద్దీన్ ను కొట్టాడు. ఇది మనసులో పెటుకున్న సైపుద్దీన్ ఎలాగైన సైప్ అహ్మద్ ఖాన్ ను మట్టుబెట్టాలని కక్ష పెంచుకున్నారు. అందుకోసం కిషన్ బాగ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ జబి (19) సహయం కోరాడు. దానికి అతను ఒప్పుకున్నాడు. బుధవారం రాత్రి 8:30 గంటల సమయంలో సైఫ్ అహ్మద్ ఖాన్ హర్షమహల్ ఈద్గా వద్ద ఒంటరిగా ఉన్నాడు. ఆ సమయంలో అక్కడికి స్నేహితుడైన మహ్మద్ జాబి తో కలసి వచ్చిన సైపుద్దీన్ సైఫ్ అహ్మద్ ఖాన్ తో గొడవ పడ్డారు. మహ్మద్ జాబి తనతో పాటు తెచ్చుకున్న పదునైన కత్తితో సైఫ్ అహ్మద్ ఖాన్ ను కడుపులో పొడిచాడు. ఆ తర్వాత అదే కత్తిని సైపుద్దీన్ తీసుకుని సైఫ్ అహ్మద్ ఖాన్ ను విచక్షణరహితంగా పొడిచాడు. కడుపు, మెడ, ముంజేయి దగ్గర కత్తిపోట్లు జరిగి తీవ్ర రక్త స్రావం అయింది గాయపడ్డ వ్యక్తిని చికిత్స నిమిత్తం ఉస్మానియ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు సైఫ్ అహ్మద్ ఖాన్ మరణించాడు.

**24 గంటలలోపు నిందితులిదరిని అరెస్ట్ చేసిన పోలీసులు :**

హత్య జరిగిన విషయాన్ని తెలుసుకున్న అత్తాపూర్ పోలీసులు, రాజేంద్రనగర్ ఎస్ఓటీ జోన్ పోలీసులు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్ పర్యవేక్షణలో హత్యకు పాల్పడ్డ నిందితులిద్దరు సైపుద్దీన్ అలియాస్ ఫైజాన్, మహ్మద్ జాబి లను అరెస్ట్ చేశారు. ఇద్దరిని రిమాండ్ కు తరలించి కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి బెస్ట్ టీచర్ అవార్డుకు ఎంపికైన నర్కూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి రాం రెడ్డి



రాజేంద్రనగర్, సెప్టెంబరు 4 (నమస్తే ఉదయం): శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న డి రాంరెడ్డి స్టేట్ లెవెల్ బెస్ట్ టీచర్ అవార్డుకు ఎంపికైనారు. 37 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో దరుగుల రాం రెడ్డి పనిచేశారు. ఉపాధ్యాయునిగా, హెడ్మాస్టర్ గా, రాజేంద్రనగర్, గండిపేట, శంషాబాద్ మండలాల విద్యాధికారి గా రాం రెడ్డి పనిచేశారు.



మార్కండేయ నగర్‌లో గణనాథుడికి పూజలు చేస్తున్న రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో ఉండాలి: పి కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం) విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. గురువారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో కార్తీక్ రెడ్డి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ , డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్,గద్దె కృష్ణ, కమిటీ అధ్యక్షుడు రావుల నవీన్, అధ్యక్షుడు మల్లేష్ కోశాధికారి యాదగిరి, విడం రమేష్, సూర్యనారాయణ సురేష్, , రాజేష్ యాదవ్, రాము యాదవ్, రఘు యాదవ్, కొంపల్లి జగదీష్, గుమ్మడి కుమార్, భాస్కర్, శివ, నరేందర్, ప్రభాకర్, పాల్గొన్నారు.

### గణేష్ ఉత్సవాలకు పాతబస్తిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**సౌత్ జోన్ డీసీపీ స్నేహా మెహ్రా**

చార్మినార్, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం) పాతబస్తీలో గట్టి బందోబస్తు శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పాతబస్తీ లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని సౌత్ జోన్ డీసీపీ స్నేహా మెహ్రా తెలిపారు. పాతబస్తీ లాల్ దర్వాజా లో ప్రతిష్టించిన శ్రీ వినాయకునికి ఆమె పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఛత్రినాక ఏ.సి.పి. చంద్రశేఖర్,సుల్తాన్ షాహి శ్రీ జగదాంబ మహంకాళి మందిరం కమిటీ అధ్యక్షులు రాకేష్ తివారీ,నిర్వాహకులు శశాంక్ తివారీ తో పాటు పలువురు పాల్గొన్నారు.



గణనాథుడిని దర్శించుకున్న సౌత్ జోన్ డీసీపీ స్నేహా మెహ్రా




జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన న్యూ డిల్లీ లోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐ ఎ ఆర్ ఐ) కి మొదటి ర్యాంకు రావడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకుంటున్న ఐ ఏ ఆర్ ఐ డైరెక్టర్, వైస్ చాన్సలర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ రావు

## జాతీయ స్థాయి ర్యాంకింగ్‌లో ఐఏఆర్ఐకి మొదటి స్థానం

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న ఐ ఏ ఆర్ ఐ డైరెక్టర్, వైస్ చాన్సలర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ రావు**

న్యూ ఢిల్లీ ప్రతినిధి, సెప్టెంబరు 4 (నమస్తే ఉదయం) : దేశంలోని విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థల పనితీరుపై భారత ప్రభుత్వం , విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ ( ఎన్ఐఆర్ఎఫ్) సర్వే నివేదిక 2025లో న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐ ఏ ఆర్ ఐ) కు వ్యవసాయ విభాగంలో మొదటి ర్యాంకు లభించింది. ఎస్ డి జి ఇనిస్టిట్యూట్ విభాగంలో రెండవ ర్యాంకు సాధించింది. దీంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఐ ఏఆర్ఐ డైరెక్టర్, వైస్ చాన్సలర్ గా ఉన్న డాక్టర్ సిహెచ్ శ్రీనివాస రావును అభినందించి సర్టిఫికెట్ ను అందజేశారు.



వినాయకుని లడ్డు వేలం పాటలో తీసుకున్న ఐరా కేఫ్ అధినేత నవ్య

## వినాయకుని లడ్డూను వేలం పాటలో రూ. 2,09,116లకు తీసుకున్న ఐరా కేఫ్ అధినేత నవ్య

రాజేంద్రనగర్, సెప్టెంబరు 4 (నమస్తే ఉదయం) : బండ్లగూడ విద్యారన్య పాఠశాలలకు ఎదురుగా ఉన్న సఫైర్, ఎంరాల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ అపార్ట్ మెంట్ లో ప్రతిష్టించిన వినాయకుని లడ్డును ఐరా కేఫ్ అధినేత నవ్య రూ. రెండు లక్షల 9 వేల 116లకు వేలం పాటలో తీసుకున్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

**ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి నాయకులు**

గద్వాల జిల్లా ప్రతినిధి(ధరూర్), సెప్టెంబర్ 4(నమస్తే ఉదయం) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించాలని మండల విద్యాధికారికి విద్యార్థి నాయకులు వినతిపత్రం అందజేశారు. ధరూర్ మండల కేంద్రంలో ఉప్పేరు జిల్లా పరిషత్ పాఠశాల వంట ఏజెన్సీపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఉప్పేరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న సమయంలో విద్యార్థుల భోజనంలో విద్యార్థులకు బల్లి రావడం విద్యార్థులు తినకపోవడం వంట ఏజెన్సీ నిర్లక్ష్యం వల్లనే వంట సక్రమంగా చేయకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, మరియు దీనిపై సమగ్రమైన విచారణ దర్యాప్తు చేసి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఒంట ఏజెన్సీ విద్యార్థులకు చాలీచాలని భోజనం పెడుతున్నారని సమాచారం విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం నాణ్యమైన భోజనాన్ని అందజేయాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు నిర్లక్ష్యం ఉండడం చేతనే మధ్యాహ్న భోజనంలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆయన పైన కూడా సమగ్రమైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హలీం పాష, యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి పిడిఎస్ యు, యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు రామాంజనేయులు మనోజ్ కుమార్ గోపాల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహ ప్రోత్సాహక బహుమతిని అందజేసిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 4(నమస్తే ఉదయం) కులాంతర వివాహం చేసుకున్న జంటకు బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని తమ ఛాంబర్ నందు ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతిని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ మంజూరు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఐజా మండలం ఈడిగొనిపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి ఎస్.మనీషా(వైఫ్ ఆఫ్ ఈ.వీరేంద్ర ) ఎస్సీ కులాంతర వివాహం చేసుకున్నందుకు, ప్రభుత్వ కల్పించిన పథకం ద్వారా రూ. 2.50 లక్షల ప్రోత్సాహక బహుమతిని మంజూరైనట్టు తెలిపారు. ఈ మొత్తాన్ని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా ఫిక్స్డ్ డిపాజిట్ రూపంలో జంటకు బాండ్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి అధ్యాపక వృత్తే

### ప్రొఫెసర్ మీనా హరిహరన్

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**శేరిలింగంపల్లి , సెప్టెంబర్ 4. (నమస్తే ఉదయం)**
సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి అధ్యాపక వృత్తేనని హైదారాబాధ్ సెంట్రల్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ విభాగం మాజీ అధ్యక్షులు ప్రొఫెసర్ మీనా హరిహరన్ అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో తోపాటు ప్రాథమికోన్నత పాఠశాలలలో పనిచేస్తున్న 35 మంది అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందించారు. ఈసందర్భంగా మీనా హరిహరన్ మాట్లాడుతూ సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి అధ్యాపక వృత్తేఅన్నారు. అందుకే జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరవాత స్థానం గురువుదే అన్నారు. గురువు తన శిష్యులలోని చీకటి అనే అజ్ఞానాన్ని పారద్రోలి, జ్ఞానమనే జ్యోతిని వెలిగించి వారి ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరం


ముఖ్య అతిథి ప్రొఫెసర్ మీనా హరిహరన్‌ను సన్మానిస్తున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు.

శ్రమిస్తుంటారు. మనిషి జీవించడానికి గాలి, నీరు, ఆహారం ఎంత అవసరమో విద్య కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. దేశం అభివృద్ధి పథంలో పయనించడానికి ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడటానికి విద్యయే ప్రధాన కారణమని చెప్పారు. ప్రస్తుత సమాజంలో వివిధ రంగాలలో ఉన్న ప్రముఖులందరు గురువుల అడుగుజాడలలో నడిచిన వారేనని పాఠ్య పుస్తకాలలోని పాఠాలే కాకుండా క్రమశిక్షణ, మానవతా నైతిక విలువలు పెంపొందించడం, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధికి నిరంతరం గురువు పాటు పడాలని వివరించారు. సెప్టెంబరు 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురష్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. రాధాకృష్ణన్ రాజకీయ వేత్త, తత్వవేత్త, గొప్ప రాజనీతిజ్ఞుడు, రచయిత విద్యావేత్త అని కొనియాడారు. రాధాకృష్ణన్ ఉపన్యాసకుడిగా ఆచార్యునిగా ఉప కులపతిగా ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీవంటి ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయాలలో తత్వశాస్త్ర బోధకునిగా పని చెయడంతో పాటు రష్యాలో భారత రాయబారిగా రాజ్యాంగ పరిషత్ సభ్యునిగాపని చేశారని హరిహరన్ తెలిపారు. యునెస్కో అధ్యక్షునిగా, యూజీసీ ఛైర్మన్ గా ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా విశేషమైన సేవలు అందించారన్నారు. రాధాకృష్ణన్ ని భారతరత్న, బ్రిటిష్ రాయల్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ వంటి అవార్డులు వరించాయని తెలిపారు. భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశపెట్టారని ప్రతీగా గౌరవార్థం జన్మదినమైన సెప్టెంబరు 5న భారత ప్రభుత్వం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. నేటి తరం అధ్యాపకులు రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అమె సూచించారు. సనాతన విధానంలో గురుశిష్య బంధంలోని నైతికతను పరంపరాగతంగా కాపాడుకుంటూ రావాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, అధ్యాపకులు రాములు, బసవలింగం, తాజ్ బాబు, వసుంధర, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, జీవీ రావు, శివరామకృష్ణ, బాలాజీ, విష్ణు ప్రసాద్, ఖాదర్ మొయినుద్దీన్, సత్యవాణి, వరలక్ష్మి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి ఆశీస్సులతో ప్రజల సుభిక్షంగా ఉండాలి: డి ఈ రత్నాకర్ రావు

శంషాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం) గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ డి ఈ పి రత్నాకర్ రావు అన్నారు. గురువారం శంషాబాద్ పట్టణంలోని హిందూ వికాస్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వరుడి మండపం వద్ద డి ఈ రత్నాకర్ రావు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గోపి నాగమణి,ఏడిఈ లు రమేష్, ఈశ్వర్ ప్రసాద్, సత్యనారాయణ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి రత్నాకర్ రావు మాట్లాడుతూ ఉత్సవ సమితి నిర్వహిస్తున్న భక్తి కార్యక్రమాలు బాగున్నాయన్నారు. ఉత్సవ సమితి చేస్తున్న కార్యక్రమాలకు విద్యుత్ శాఖ తరపున ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపడతామన్నారు. చిన్నారులు నిర్వహించిన నృత్యాలు ఎంతో బాగున్నాయని ఆయన


సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన చిన్నారులతో డి ఈ రత్నాకర్ రావు

అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆలరింప పనిచేశాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్లు షేక్


విఘ్నేశ్వరుడికి పూజలు చేస్తున్న డి రత్నాకర్ రావు, ఏ ఏ ఓ గోపి నాగమణి ,ఏడిఈ లు రమేష్, ఈశ్వర్ ప్రసాద్, సత్యనారాయణ లు

బాషా, కాంట్రాక్టర్ వాసుదేవ రెడ్డి, శ్రీహరి, జేఏవో వేణుగోపాల్, మండప నిర్వాహకులు మల్లేష్ బృందం తదితరులు పాల్గొన్నారు.

**శివరాంపల్లి హనుమాన్ దేవాలయంలో ప్రతిష్టించిన గణనాధుడికి తొమ్మిది రోజులపాటు ఘనంగా పూజలు చేసి పత్తి కుంటలో నిమజ్జనం చేశారు. గణపతి లడ్డుని మందాడి వెంకటరమణారెడ్డి స్వప్న రెడ్డి ల పుత్రుడు అభినందన్ రెడ్డి 1,10,000 రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు.**





**రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ వినాయకుని లడ్డు ను లాటరీ ద్వారా వేలం వేయగా బుద్వేల్ కు చెందిన ఎన్ నరసింహ రాజు కు లడ్డు దక్కింది. లాటరీ ద్వారా యూత్ క్లబ్ కు రూ 54 వేలు వచ్చాయి. కార్యక్రమంలో యూత్ క్లబ్ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పి రవీందర్ (చిన్న), బి రవి కిరణ్, ఎం శ్రీనివాస్, శ్రీకాంత్, రాజేందర్, అంజయ్యలు పాల్గొన్నారు.**

# పాఠశాల కిటికీ అద్దాలను పగులగొట్టిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి

బుద్వేల్, సెప్టెంబరు 4 (నమస్తే ఉదయం) : అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నూతనంగా నిర్మించిన పాఠశాల అదనపు గదుల కిటికీ అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టారని, వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాద్యాయురాలు శ్రీలత కోరారు. ఈ మేరకు గురువారం అత్తాపూర్ పోలీసులకు ఉపాధ్యాయులు శ్రీనివాస్ సాగర్, జ్యోతి లతో కలసి ఫిర్యాదు చేశారు. ఎంతో మంది దాతల సహకారంతో పాఠశాల ను అభివృద్ధి చేస్తుం టే కొందరు పోకిరీలు అదే పనిగా రాత్రి వేళలలో పాఠశాలలోకి ప్రవేశించి పాఠశాల తరగతి గది కిటికీలను ధ్వంసం చేశారన్నారు. ఇలాంటి సంఘటనలు జరుగకుండ పోలీసులు నిఘా పెట్టాలన్నారు.



# బుద్వేల్ సాయి కృష్ణ కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

### మండపం వద్ద 49100 రూపాయలు పలికిన లడ్డు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ సాయి కృష్ణ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వరుడి వద్ద మండప నిర్వహకులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం స్వామివారి వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. చిన్నారి మాన్వి కూచిపూడి నృత్యం ఇతర పిల్లలు పాడిన పాటలు ఆలరింప చేశాయి.మండపం వద్ద చేపట్టిన లడ్డు వేలం పాటలో మన కాలనీ వాసులు ఎస్ బుచ్చయ్య 49100 లకు దక్కించుకున్నారు.వేలం పాటలో లడ్డు దక్కించుకున్న బుచ్చయ్య కుటుంబానికి ఉత్సవ సమితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ , ఇతర సభ్యులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




బుద్వేల్ ఓంకార భజన మండలి వినాయకుని లడ్డు ను వేలం పాటలో రూ. 65వేలకు శ్రీకాంత్ సొంతం చేసుకున్నారు.


బుద్వేల్ సాయి కృష్ణ కాలనీ గణేష్ లడ్డును రూ. 49,100 లకు ఎస్ బుచ్చయ్య తీసుకున్నారు



# భజన కళాకారులకు సన్మానం

బుద్వేల్, సెప్టెంబరు 4 (నమస్తే ఉదయం): వినాయక నవ రాత్రులలో మండపాల వద్ద భజనలు చేస్తు అందరిని ఆకట్టుకుంటున్న భజన కళాకారులను రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర యూత్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం రాత్రి ఘనంగా సన్మానించారు. కవి, రచయిత, గాయకులు మన్నె మహాత్మారావు, జి. రాములు ల నేతృత్వంలో భజన కళాకారులు ఎం.రాంబాబు యాదవ్, వై. గోపాల్, ఎం.నాగభూషణం, క్రిష్ణ, జంగయ్య, జి.వేణుగోపాల్, క్రిష్ణ, జి.శ్రీనివాస్, బం డి నర్సింహ్మ, అబ్బయ్య, బ్రాహ్మణపల్లి బాల్ రాజ్ , బి.రాజేందర్, కొమిరె గణేశ్, వేముల బాలు తదితరులను సన్మానించారు. సన్మానించిన వారిలో సుఘు అధ్యక్షుడు వేముల శ్రీనివాస్, వేముల రామక్రిష్ణ, వేముల రమేశ్, కొమిరె శంకర్. వేముల శేఖర్ లు ఉన్నారు.


ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌కు ఆహ్వానం పలుకుతున్న ఎంఈఓ శంకర్ రాథోడ్

# ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు: ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, సెప్టెంబరు 4 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ మండలంలో పనిచేస్తున్న ఉ పాధ్యాయులందరికి ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నెల 10వ తేదీన రాజేంద్రనగర్ మండలంలో నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను హాజరు కావాలంటు ఆయనను కలసి ఆహ్వాన పత్రాన్ని అందజేసిన మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తో ఆయన మాట్లాడారు. రాజేంద్రనగర్ మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులంటే సమాజంలో మంచి గుర్తింపు ఉందన్నారు.

**ఈ నెల 10న మద్యాహ్నం 2 గంటలకు దుర్గా కన్వెన్షన్ లో మండల ఉపాధ్యాయ దినోత్సవం : శంకర్ రాథోడ్ :**

ఈ నెల 10వ తేదీన మైలార్దేవుపల్లి దుర్గా కన్వెన్షన్ లో రాజేంద్రనగర్ మండల ఉపాధ్యాయ దినోత్సవాలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తెలిపారు. ఈ సందర్భం గా 20 మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎనిమిది మంది ప్రైవేటు పాఠశాలల ఉ పాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వర్శిటీకి 24వ ర్యాంకు

బుద్వేల్, సెప్టెంబరు 4 (నమస్తే ఉదయం): దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల పనితీరుపై భారత ప్రభుత్వం విద్యామంత్రిత్వ శాఖ నిర్వహించిన నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) సర్వే నివేధిక 2025 లో రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కు 24వ ర్యాంకు సాదించింది. దేశంలోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంద విశ్వవిద్యాలయాల పనితీరును బట్టి ర్యాంకింగ్ లు అందజేశారు. 2015లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ర్యాంకు 6వ ర్యాంకు సాదించగా, 2023లో ఆ ర్యాంకు 37 కు పడిపోయింది. ప్రస్తుతం పనితీరును మెరుగు పరచుకుని 24వ ర్యాంకు సాదించిందని వర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు. దక్షిణాధిలోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంద విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో 4వ స్థానంలో జయశంకర్ వర్శిటీ నిలవడం గర్వకారణమన్నారు. 10 నెలల క్రితం తాను వర్శిటీ ఉప కులపతిగా బాధ్యతలు చేపట్టిన విశ్వవిద్యాలయ ర్యాంకింగ్ మెరుగుదల కు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వర్సిటీ లో నాలుగు ఆదునిక పరిశోధనా కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో వర్శిటీ ర్యాంకును జాతీయ స్థాయిలో 5వ ర్యాంకు లోపు సాదించడానికి కృషి చేస్తానన్నారు.


ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

# మహారాజ్ గంజ్‌లో వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

చార్మినార్, సెప్టెంబర్ 4 (నమస్తే ఉదయం) పాతబస్తీ మహరాజ్ గంజ్ లో వైభవంగా శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. గురువారం జై వీర్ హనుమాన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ వినాయకునికి బహదూర్ పుర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పులిపాటి రాజేష్ కుమార్ కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సుమిత్ గౌడ్,సందీప్ గౌడ్‌లు పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733